www.prajaprerana.co.in
RNI : APTEL/26/A3850
# ప్రజా ప్రేరణ న్యూస్
prajaprerana.2026@gmail.com
నిజం | నిష్పక్షపాతం | ప్రజా ప్రేరణ
సంపుటి : 01 సంచిక : 88 ప్రకాశం గురువారం 27 -08 -2026 ప్రకాశం నుంచి ప్రచురణ పబ్లిసర్ :కుందురు శ్రీనివాసరెడ్డి పేజిలు: 4 వెల : 2/-
olume : 01 Issue : 88 PRAKASAM 27 -08-2026 Publisher : KUNDURU SRINIVASA REDDY Pages :4 Rs : 2/-

# రాష్ట్రాన్ని కరువు కాటేస్తున్నా చంద్రబాబు కళ్లు తెరవడం లేదు..

**52 శాతం లోటు వర్షపాతం.. 91 శాతం మండలాల్లో వర్షాభావ పరిస్థితులు.. ● 625 మండలాల్లో లోటు వర్షపాతం.. 25 జిల్లాల్లో ఇదే పరిస్థితి.. ● ఖరీఫ్ సాగు 20 శాతం తగ్గింది.. ఎకరాకు రూ.15 వేల వరకు రైతులకు నష్టం.. ● పంటల బీమా రక్షణ 70 శాతం తగ్గింది.. రైతులపైనే ప్రీమియం భారం.. ●కరువు నివారణకు ప్రత్యామ్నాయ ప్రణాళికలు అమలు చేశారా?.. ● రైతులు, రైతు కూలీలు, పేదలను ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలి.. ● తాడేపల్లిలో విలేకరుల సమావేశంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్వజం..**

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :**

తాడేపల్లి,,రాష్ట్రాన్ని కరువు పరిస్థితులు కమ్ముకుంటున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కళ్లు తెరవడం లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం లోటు మైనస్ 52 శాతంగా ఉందని, 91 శాతం మండలాలు లోటు వర్షపాతాన్ని ఎదుర్కొంటున్నాయని తెలిపారు. రైతులు, రైతు కూలీలు, పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు.బుధవారం తాడేపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైఎస్ జగన్ రాష్ట్రంలోని వర్షాభావ పరిస్థితులు, ఖరీఫ్ సాగు, రైతుల ఇబ్బందులు, సాగునీటి సమస్యలు, పంటల బీమా, కరువు నివారణ చర్యలు తదితర అంశాలపై మాట్లాడారు. గత వారం డీఎస్సీ, ఏపీపీఎస్సీ అంశాలపై వాస్తవాలను ప్రజల ముందుంచామని, తాను లేవనెత్తిన ప్రశ్నలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం చెప్పలేదని అన్నారు. డీఎస్సీ అంశంపై సీబీఐ విచారణకు ప్రభుత్వం ముందుకు రాలేదని విమర్శించారు.ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పరిస్థితులు తీవ్రమవుతున్నాయని వైఎస్ జగన్ తెలిపారు. జూన్ నుంచి ఆగస్టు 23 వరకు




రాష్ట్రంలో సాధారణంగా 384 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 189.62 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైందని వివరించారు. సాధారణ వర్షపాతంతో పోలిస్తే భారీ లోటు కనిపిస్తోందన్నారు.వర్షాలు పడాల్సిన సమయంలో సరైన వర్షపాతం నమోదు కాకపోవడంతో మధ్యలో పొడిబారిన కాలాలు ఏర్పడ్డాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, అయినా ప్రభుత్వం ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోవడం లేదని విమర్శించారు.రాష్ట్రంలో మొత్తం 688 మండలాలు ఉండగా, అందులో 625 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైందని వైఎస్ జగన్ చెప్పారు. అంటే రాష్ట్రంలోని 91 శాతం మండలాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని తెలిపారు.లోటు వర్షపాతం ఉన్న మండలాల్లో 434 మండలాలు ఉండగా, మరో 191 మండలాల్లో పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని వివరించారు. జిల్లాల పరంగా చూస్తే రాష్ట్రంలోని 28 జిల్లాలకు గాను 25 జిల్లాల్లో లోటు వర్షపాతం ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా వర్షపాతం లోటు మైనస్ 52 శాతంగా ఉందని వైఎస్ జగన్ తెలిపారు.కోస్తాంధ్రలో మైనస్ 47 శాతం, రాయలసీమలో మైనస్ 52 శాతం వర్షపాతం లోటు కనిపిస్తోందన్నారు.సాధారణంగా వర్షాభావ పరిస్థితులతో ఇబ్బందులు పడే రాయలసీమ ప్రాంతంతో పాటు ఇప్పుడు కోస్తాంధ్రలో కూడా అదే తరహా పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. ఏ జిల్లా చూసినా లోటు వర్షపాతమే కనిపిస్తోందన్నారు.ఇలాంటి సమయంలో ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉండగా, రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను గుర్తించేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శించారు.రైతులను, ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదని ఆరోపించారు.ఖరీఫ్ సాగు 20 శాతం తగ్గింది అన్నా జగన్..వర్షాభావ పరిస్థితుల ప్రభావం నేరుగా వ్యవసాయ రంగంపై పడిందని వైఎస్ జగన్ తెలిపారు. సాధారణ సాగుతో పోలిస్తే ఈ ఏడాది ఖరీఫ్ సాగు 20 శాతం తగ్గిందన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన తర్వాత కూడా రైతులు ప్రభుత్వం నీరు అందిస్తుందని ఆశపడ్డారని చెప్పారు. జూలై 10న పంటలకు నీళ్లు ఇస్తామని చెబుతూ ప్రకాశం బ్యారేజీ వద్ద నీరు విడుదల చేస్తున్నట్లు మంత్రులు ప్రచారం చేసుకున్నారని విమర్శించారు.ప్రభుత్వం నీరు అందిస్తుందనే నమ్మకంతో కృష్ణా డెల్టా రైతులతో పాటు ఇతర ప్రాంతాల రైతులు కూడా అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారని తెలిపారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి, నార్లు వేసి పంటల సాగుకు సిద్ధమయ్యారని చెప్పారు.అయితే ఆ తర్వాత సరైన నీరు, వర్షాలు అందక నార్లు దాదాపుగా ఎండిపోయాయని తెలిపారు. ఒక్కో ఎకరాకు రైతులు సుమారు రూ.15 వేల వరకు నష్టపోయారని పేర్కొన్నారు.రాయలసీమకు సాగునీరు అందించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వైఎస్ జగన్ ఆరోపించారు. శ్రీశైలం జలాశయం గరిష్ట నీటిమట్టం 885 అడుగులు కాగా, ఈ ఆగస్టులోనే 879.50 అడుగుల వరకు నీరు చేరిందని చెప్పారు.ఆ సమయంలో పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేసే విషయంలో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోలేదని విమర్శించారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా రాయలసీమకు నీరు అందించాలంటే శ్రీశైలం జలాశయంలో 880 అడుగుల నీటిమట్టం ఉండాల్సి ఉంటుందని తెలిపారు. ఆ స్థాయిలో 44 వేల క్యూసెక్కుల పూర్తి సామర్థ్యంతో నీటిని విడుదల చేసే అవకాశం ఉంటుందని చెప్పారు.నీటిమట్టం తగ్గేకొద్దీ పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని పంపించే సామర్థ్యం కూడా తగ్గుతుందని వివరించారు. 854 అడుగుల కంటే దిగువకు నీటిమట్టం పడిపోతే పోతిరెడ్డిపాడు నుంచి ఒక్క నీటి చుక్కను కూడా పంపించలేని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.అందువల్ల శ్రీశైలంలో నీరు ఉన్న సమయంలోనే రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాల్సిన అవసరం ఉందన్నారు.నాగార్జునసాగర్ కిందా అదే పరిస్థితి,,నాగార్జునసాగర్ కింద ప్రాంతాల్లో కూడా వ్యవసాయ పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని వైఎస్ జగన్ తెలిపారు. నాగార్జునసాగర్ కుడికాలువ ద్వారా కింద ప్రాంతాలకు, కృష్ణా డెల్టా ప్రాంతానికి అవసరమైన నీటిని ప్రభుత్వం అందించడం లేదని విమర్శించారు.ఒకవైపు రాయలసీమ ప్రాంతం సాగునీటి కోసం ఎదురుచూస్తుంటే, మరోవైపు నాగార్జునసాగర్ కింద ప్రాంతాల్లో కూడా రైతులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుల పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పులిచింతల నీటి తరలింపుపై అభ్యంతరం,,తెలంగాణలో పులిచింతల ప్రాజెక్టు పరిధిలో చేపడుతున్న ఎత్తిపోతల పథకాల పనులపైనా వైఎస్ జగన్ ప్రశ్నలు లేవనెత్తారు.తెలంగాణలోని చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద పులిచింతల ప్రాజెక్టు వెనుక జలాల నుంచి 8 టీఎంసీల నీటిని తరలించేందుకు రూ.1,450 కోట్లతో చేపట్టిన మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం పంపుహౌస్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.అదే విధంగా చింతలపాలెం మండలం బుగ్గమాదారం వద్ద పులిచింతల ప్రాజెక్టు దిగువన కృష్ణా నది నుంచి 2.5 టీఎంసీల నీటిని తరలించేందుకు రూ.394 కోట్లతో చేపట్టిన రాజీవ్ ఎత్తిపోతల పథకం పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు.ఇలాంటి పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.రైతులకు పంటల బీమా రక్షణ ఎక్కడ?,,వర్షాభావం, సాగునీటి కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో వారికి ఆర్థిక భద్రత కల్పించాల్సిన పంటల బీమా వ్యవస్థను ప్రభుత్వం బలహీనపరిచిందని వైఎస్ జగన్ ఆరోపించారు.రైతులకు ఆర్థిక రక్షణగా నిలిచిన వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని రద్దు చేసి, ప్రస్తుతం రైతులపైనే ప్రీమియం భారం మోపారని విమర్శించారు.2022--23 ఖరీఫ్ సీజన్‌లో 1.18 కోట్ల దరఖాస్తులకు ఉచిత పంటల బీమా వర్తించిందని తెలిపారు. అయితే 2026--27 ఖరీఫ్‌లో కేవలం 35.17 లక్షల దరఖాస్తులు మాత్రమే పంటల బీమా పరిధిలోకి వచ్చాయని చెప్పారు.గతంతో పోలిస్తే ఈ ఏడాది పంటల బీమా పరిధిలోకి వచ్చిన రైతుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. పంటల బీమా రక్షణ దాదాపు 70 శాతం తగ్గిందని పేర్కొన్నారు. రైతులపై ప్రీమియం భారం మోపడంతో పాటు, బీమా రక్షణను కూడా తగ్గించారని విమర్శించారు.రూ.3 వేల కోట్ల బీమా ప్రయోజనం దూరం,,2023--24 ఉచిత పంటల బీమాకు సంబంధించి జూలైలో చెల్లించాల్సిన ప్రీమియంను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించకుండా వదిలేసిందని వైఎస్ జగన్ ఆరోపించారు.దీంతో రైతులకు అందాల్సిన దాదాపు రూ.3 వేల కోట్ల ప్రయోజనం అందకుండా పోయిందని తెలిపారు. రైతుల పంటలు దెబ్బతిన్న సమయంలో బీమా రక్షణ అత్యంత కీలకమని, అలాంటి సమయంలో ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాల్సి ఉందన్నారు.2025 అక్టోబరులో మోంథా తుపాను కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఇప్పటివరకు ఒక్క పైసా కూడా అందలేదని ఆరోపించారు. పంట నష్టపోయిన రైతులకు తక్షణ పరిహారం అందించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.రైతు వ్యవస్థలను నిర్వీర్యం చేశారు,,పంటల బీమాతో పాటు సీజన్ ముగిసేలోగా రైతులకు అందాల్సిన పెట్టుబడి రాయితీని కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదని వైఎస్ జగన్ అన్నారు.పంటల నమోదు విధానం, రైతు భరోసా కేంద్రాలు, వ్యవసాయ ప్రయోగశాలలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు.రైతులకు పంటల విషయంలో శాస్త్రీయ సలహాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పంటల రక్షణ వంటి అంశాల్లో ప్రభుత్వ వ్యవస్థలు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించని




పరిస్థితిని ప్రభుత్వం తీసుకొచ్చిందని విమర్శించారు. గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకునే వ్యవస్థను కూడా నిర్వీర్యం చేశారని ఆరోపించారు.రైతులకు అందాల్సిన సున్నా వడ్డీ పథకాన్ని కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.వైఎస్సార్‌సీపీ హయాంలో రూ.7,802 కోట్ల బీమా,,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రైతుల నుంచి ఒక్క రూపాయి కూడా పంటల బీమా ప్రీమియం వసూలు చేయలేదని వైఎస్ జగన్ తెలిపారు.ప్రభుత్వమే రైతుల తరపున ప్రీమియం చెల్లించి, ఉచిత పంటల బీమా ద్వారా రైతులకు రక్షణ కల్పించామని చెప్పారు. ఐదేళ్ల కాలంలో ఉచిత పంటల బీమా కింద రూ.7,802 కోట్లు చెల్లించి రైతులను ఆదుకున్నామని తెలిపారు.రైతులకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా గత ప్రభుత్వం పనిచేసిందని, ప్రస్తుతం రైతులపైనే బీమా ప్రీమియం భారం పడే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.కరువు నివారణ కార్యాచరణ ఎక్కడ?చంద్రబాబు,,రాష్ట్రంలో 52 శాతం వర్షపాతం లోటు కనిపిస్తున్నప్పుడు ప్రభుత్వం ముందుగానే కరువు నివారణ చర్యలు ప్రారంభించాల్సి ఉందని వైఎస్ జగన్ అన్నారు.జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని, అదే సమయంలో ఖరీఫ్ సాగు కొనసాగుతుందని చెప్పారు. జూన్, జూలైలోనే భారీ వర్షపాతం లోటు కనిపించినప్పుడు ఆగస్టు నాటికే ప్రత్యామ్నాయ కార్యాచరణ అమల్లోకి రావాల్సి ఉందన్నారు.కరువు పర్యవేక్షణ కేంద్రాన్ని పూర్తి స్థాయిలో పనిచేయించి ఉండాలని, ప్రతి జిల్లాకు వ్యవసాయ ప్రత్యామ్నాయ ప్రణాళికలను సిద్ధం చేసి అమలు చేయాల్సి ఉందని తెలిపారు. ప్రతి జిల్లాలో కరువు పరిస్థితులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కరువు విభాగాన్ని ఏర్పాటు చేయాలని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. వర్షాలు విఫలమైన ప్రాంతాల్లో రైతులకు తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే, కరువును తట్టుకునే ప్రత్యామ్నాయ విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.రైతులు ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన పరిస్థితుల్లో పంటలు దెబ్బతింటే, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించేందుకు ప్రభుత్వం శాస్త్రీయంగా వ్యవహరించాల్సి ఉందన్నారు.జిల్లాల వారీగా పరిస్థితిని అంచనా వేసి, ఎక్కడ ఏ పంట నష్టపోయింది, ఎక్కడ నీటి కొరత ఉంది, ఎక్కడ ప్రత్యామ్నాయ పంటలు వేయవచ్చు అనే అంశాలపై ప్రభుత్వం తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.సెప్టెంబరు వరకు వేచి చూస్తే ప్రయోజనం ఏమిటి?,,ఇప్పటికే ఆగస్టు ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో సెప్టెంబరు వరకు వేచి చూసి ఆ తర్వాత కరువు నివారణ చర్యలు చేపడితే ప్రయోజనం ఏముంటుందని వైఎస్ జగన్ ప్రశ్నించారు.వర్షాలు కురిసే సమయం దాటిపోయిన తర్వాత ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయడం వల్ల రైతులకు ఉపయోగం ఉండదన్నారు. ముందుగానే నష్టాన్ని అంచనా వేసి,

-2 లో



www.prajaprerana.co.in RNI : APTEL/26/A3850
ప్రజా ప్రేరణ న్యూస్
prajaprerana.2026@gmail.com
నిజం | నిష్పక్షపాతం | ప్రజా ప్రేరణ
గురువారం 27- 08-26


# మదర్ థెరిసా సేవలు మానవాళికి స్ఫూర్తిదాయకం..



జన్మదినం సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నివాళి..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :**

ప్రేమ, కరుణ, నిస్వార్థ సేవకు ప్రతిరూపంగా నిలిచిన మదర్ థెరిసా సేవలను ఆమె జన్మదినం సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి స్మరించుకున్నారు. సమాజంలో అణగారిన, నిరుపేద, ఆపదలో ఉన్న ప్రజల పట్ల ఆమె చూపిన మానవత్వం, సేవా స్ఫూర్తి తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మదర్ థెరిసా జీవితమంతా ప్రేమ, కరుణ, నిస్వార్థ సేవకే అంకితమైందని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. ఎలాంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా బాధల్లో ఉన్నవారికి అండగా నిలవడం ద్వారా మానవత్వానికి ఆమె గొప్ప అర్థాన్ని చాటిచెప్పారని పేర్కొన్నారు. ఒక్క చిన్న సహాయం, ఒక్క మంచి మాట, ఆపదలో ఉన్న వ్యక్తికి అందించే చిన్నపాటి అండ కూడా వారి జీవితంలో చిరస్థాయిగా నిలిచే మార్పును తీసుకురాగలదని మదర్ థెరిసా జీవితం మనకు నేర్పుతుందని తెలిపారు. చుట్టూ ఉన్నవారి బాధలను గుర్తించి, వారికి సాధ్యమైనంత మేరకు సహాయం చేయడం ద్వారా ఆమె జ్ఞాపకాలను గౌరవించుకోవాలని పిలుపునిచ్చారు. మానవ సేవే మాధవ సేవ అన్న భావనతో మదర్ థెరిసా సాగించిన సేవా ప్రయాణం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చిందని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు.



సమాజంలో ప్రేమ, దయ, కరుణ, పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. మదర్ థెరిసా చూపిన సేవా మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని, మన చుట్టూ ఉన్న నిరుపేదలు, బలహీనవర్గాలు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని కరువు కాటేస్తున్నా చంద్రబాబు కళ్లు తెరవడం లేదు..

అవసరమైన విత్తనాలు, పశుగ్రాసం, తాగునీరు, సాగునీరు, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కరువు ప్రభావంతో వ్యవసాయ పనులు తగ్గితే రైతు కూలీలకు ఉపాధి లేకుండా పోయే ప్రమాదం ఉందని వైఎస్ జగన్ తెలిపారు. వ్యవసాయరంగంపై ఆధారపడి జీవించే కూలీలకు అదనంగా ఉపాధి హామీ పనులు కల్పించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించేందుకుప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. కరువు పరిస్థితుల్లో రైతులతో పాటు వ్యవసాయ కూలీలు, చిన్న వ్యాపారులు, పేద కుటుంబాలపై కూడా ఆర్థిక ప్రభావం పడుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఒకవైపు వర్షాభావం, మరోవైపు సాగునీటి కొరత, పంట నష్టాలు, బీమా రక్షణ తగ్గడం వంటి సమస్యలు రైతులను చుట్టుముట్టాయని వైఎస్ జగన్ అన్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం రైతులు, రైతు కూలీలు, పేద ప్రజలను ఎలా ఆదుకుంటుందో స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువు పరిస్థితులపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికను వెంటనే ప్రకటించి, జిల్లాల వారీగా అమలు చేయాలని కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టాల్సిన ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రతిపక్షంపై తప్పుడు ప్రచారం, ఆరోపణలు చేయడానికే ప్రాధాన్యం ఇస్తున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. కరువు పరిస్థితుల్లో ప్రజలను ఎలా ఆదుకుంటారో ఇప్పటివరకు స్పష్టంగా చెప్పలేదన్నారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే సమీక్ష నిర్వహించి, రైతుల పంట నష్టాన్ని అంచనా వేయాలని, సాగునీటి ప్రణాళికను పునఃసమీక్షించాలని, పంటల బీమా రక్షణను విస్తరించాలని, కరువు ప్రభావిత మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. రైతులపై అదనపు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం ముందుకు రావాలని, నష్టపోయిన రైతులకు బీమా, పెట్టుబడి రాయితీ, పరిహారం అందించాలని, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు పెంచాలని కోరారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు మరింత తీవ్రం కాకముందే ప్రభుత్వం మేల్కొని తక్షణ చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

# బీఎస్ఆర్ లాడ్జి ప్రారంభోత్సవంలో కేపీ కొండారెడ్డి..

**ప్రకాశం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :**




మార్కాపురం జిల్లా, పట్టణంలో బట్టగిరి స్వామిరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఎస్ఆర్ లాడ్జి ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ రాజకీయ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, మార్కాపురం మాజీ శాసనసభ్యులు పెద్దాయన కేపీ కొండారెడ్డి హాజరై లాడ్జిని ప్రారంభించారు. ఈ సందర్భంగా లాడ్జి నిర్వాహకులు బట్టగిరి స్వామిరెడ్డి కేపీ కొండారెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికారు. మార్కాపురం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈ లాడ్జి ప్రజలకు, వివిధ ప్రాంతాల నుంచి పట్టణానికి వచ్చే సందర్శకులకు ఉపయోగకరంగా ఉంటుందని కేపీ కొండారెడ్డి ఆకాంక్షించారు. మార్కాపురం పట్టణం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజలకు అవసరమైన వసతి, వ్యాపార, సేవా రంగాల్లో నూతన సంస్థలు ఏర్పాటవడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. బట్టగిరి స్వామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన బీఎస్ఆర్ లాడ్జి మంచి ఆదరణ పొందాలని, నిర్వాహకులు మరింత అభివృద్ధి సాధించాలని కేపీ కొండారెడ్డి ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, బంధుమిత్రులు, అభిమానులు పాల్గొని బట్టగిరి స్వామిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రేమ, కరుణ, సోదరభావంతో శాంతియుత సమాజాన్ని నిర్మిద్దాం..

### మిలాద్-ఉన్-నబీ సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శుభాకాంక్షలు..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :**



ప్రేమ, కరుణ, క్షమ, సహనం, సోదరభావంతో శాంతియుత సమాజాన్ని నిర్మించాలన్న ప్రవక్త మహమ్మద్ మహనీయ సందేశం నేటికీ ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి హృదయంలో ప్రేమ వెల్లివిరియాలని ఆకాంక్షించారు. కష్టాల్లో, ఆపదల్లో ఉన్న వారికి కరుణతో అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సమాజంలో పరస్పర గౌరవం, సహనం, సోదరభావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రవక్త మహమ్మద్ మానవాళికి అందించిన సందేశాలు శాంతి, సామరస్యం, సోదరభావానికి మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. క్షమాగుణం, సహనం, ప్రేమతో మెలగడం ద్వారా సమాజంలో శాంతి, ఐక్యతను మరింత బలోపేతం చేయవచ్చన్నారు. మతాలు, వర్గాలు, భాషలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పరం గౌరవించుకుంటూ, ఆప్యాయతతో మెలగాలని ఆయన ఆకాంక్షించారు. మానవత్వమే అన్నింటికంటే గొప్పదనే సందేశాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించవచ్చన్నారు. మిలాద్-ఉన్-నబీ పవిత్ర సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులందరికీ సంతోషం, శాంతి, సౌభాగ్యం కలగాలని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆకాంక్షించారు.

# వివాహ వేడుకల్లో అన్నా కృష్ణచైతన్య..





**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :**

గిద్దలూరు నియోజకవర్గంలో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకలకు గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గిద్దలూరులో కొండేటి వారి వివాహ వేడుక,,గిద్దలూరు పట్టణంలోని విశాసుబ్బరత్నం కళ్యాణమండపంలో కొండేటి రాజా, వెంకట సుబ్బమ్మ దంపతుల కుమారుడు రాజేష్ వివాహం ఇందు ప్రియాంకతో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు అన్నా కృష్ణచైతన్య హాజరై నూతన వధూవరులు రాజేష్, ఇందు ప్రియాంకలను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను పలకరించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. జి.కొత్తపల్లెలో బెల్లం వారి వివాహ వేడుక,,రాచర్ల మండలం జి.కొత్తపల్లె గ్రామంలో బెల్లం నాగిరెడ్డి, రమాదేవి దంపతుల కుమార్తె విజయలక్ష్మి వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అన్నా కృష్ణచైతన్య హాజరై నూతన వధువు విజయలక్ష్మిని ఆశీర్వదించారు. ఆమె భవిష్యత్ జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. వివాహానికి హాజరైన కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలను ఆయన ఆత్మీయంగా పలకరించారు. ఈ రెండు వివాహ వేడుకల్లో అన్నా కృష్ణచైతన్య పాల్గొనడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బూచేపల్లి వెంకాయమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా..

### యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శుభాకాంక్షలు..



**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :**

ఒంగోలు నగరంలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని బూచేపల్లి వెంకాయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ, బూచేపల్లి వెంకాయమ్మకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో మరింతకాలం సేవలందిస్తూ మంచి ఆరోగ్యంతో ముందుకు సాగాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు బూచేపల్లి వెంకాయమ్మను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల సందడి మధ్య జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.

# బూచేపల్లి వెంకాయమ్మకు అన్నా రాంబాబు జన్మదిన శుభాకాంక్షలు..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :**

ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జన్మదిన వేడుకలు ఒంగోలు పట్టణంలోని ఏ1 కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అన్నా రాంబాబు హాజరై బూచేపల్లి వెంకాయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు ఆమెను ఆత్మీయంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బూచేపల్లి వెంకాయమ్మ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండి చిరకాలం ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని బూచేపల్లి వెంకాయమ్మకు శుభాకాంక్షలు తెలిపారు.



నాయకులు, కార్యకర్తల సందడి మధ్య వేడుకలు ఉత్సాహంగా జరిగాయి.

# బండి వారి వివాహ వేడుకకు హాజరైన అన్నా కృష్ణచైతన్య..



ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :

మార్కాపురం జిల్లా, గిద్దలూరు నియోజకవర్గం, కోమరోలు పట్టణంలో జరిగిన బండి వారి వివాహ మహోత్సవానికి గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైతన్య హాజరయ్యారు.కోమరోలు పట్టణానికి చెందిన ఏఎస్ఐ బండి బాలాజీ, శ్రీదేవి దంపతుల కుమార్తె విజేత వివాహ వేడుకలో అన్నా కృష్ణచైతన్య పాల్గొని నూతన వధువు విజేతను ఆశీర్వదించారు. నూతన వధూవరులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వివాహ వేడుకలో పాల్గొన్న బంధువులు, స్నేహితులు, నాయకులు, అభిమానులతో అన్నా కృష్ణచైతన్య ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తూమాటి మాధవరావుకు కేపీ నాగార్జునరెడ్డి శుభాభివందనాలు..



ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :


ప్రకాశం జిల్లా,ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఉపాధ్యక్షుడు తూమాటి మాధవరావును గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేపీ నాగార్జునరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాభివందనాలు తెలియజేశారు.కేపీ నాగార్జునరెడ్డి, తూమాటి మాధవరావుతో ఆత్మీయంగా మాట్లాడారు.రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, ప్రకాశం జిల్లా అభివృద్ధి, గిద్దలూరు నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై ఇరువురు చర్చించినట్లు తెలిసింది.ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని చర్చించారు.కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ, గిద్దలూరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అంశాలను సంబంధిత వర్గాల దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తూమాటి మాధవరావుకు కేపీ నాగార్జునరెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజా జీవితంలో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ మర్యాదపూర్వక భేటీ ఆత్మీయ వాతావరణంలో సాగింది.

# బూచేపల్లి వెంకాయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు..

### మార్కాపురం మాజీ శాసనసభ్యులు..

### మాజీ పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ జంకే వెంకటరెడ్డి..

ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :



ఒంగోలు పట్టణంలోని ఏ-1 కన్వెన్షన్ హాల్‌లో ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మను మార్కాపురం మాజీ శాసనసభ్యులు, మాజీ పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ జంకే వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.జంకే వెంకటరెడ్డి ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బూచేపల్లి వెంకాయమ్మకు ఆయురారోగ్యాలు, సుఖసం తోషాలు కలగాలని, ప్రజా జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యలు, స్థానిక రాజకీయ పరిణామాలపై పరస్పరం చర్చించినట్లు తెలిసింది. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని బూచేపల్లి వెంకాయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మిలాద్ ఉన్ నబి ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతీక..

### ముస్లిం సోదర, సోదరీమణులకు కేపీ నాగార్జున రెడ్డి శుభాకాంక్షలు..

ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :



ప్రేమ, కరుణ, శాంతి, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రపంచానికి చాటిన ప్రవక్త మహమ్మద్ బోధనలు సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. మిలాద్ ఉన్ నబీ పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదర, సోదరీమణులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేపీ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, ప్రవక్త మహమ్మద్ మానవాళికి అందించిన సందేశం ప్రేమ, శాంతి, కరుణ, సమానత్వం, సోదరభావంతో కూడుకున్నదన్నారు. పేదలు, బలహీనులు, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, ఇతరుల పట్ల దయ, జాలి చూపడం వంటి మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు.ప్రవక్త మహమ్మద్ బోధనలు కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాకుండా సమస్త మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజంలో మత సామరస్యం, పరస్పర గౌరవం, ఐక్యత మరింత బలపడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రేమ, సోదరభావంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమన్నారు. మిలాద్ ఉన్ నబీ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణుల కుటుంబాల్లో ఆనందం, శాంతి, సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరుకున్నారు. ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. పవిత్ర పర్వదినం ప్రజలంద రిలో ఐక్యత, సౌభ్రాతృ త్వం, మానవత్వాన్ని మరింత పెంపొందించాలని కోరుకుంటూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ కేపీ నాగార్జున రెడ్డి హృదయపూర్వక మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు.

# అవినాష్‌రెడ్డికి కల్లూరు రుద్రసేనారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు..

### ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న హ్యాట్రిక్ ఎంపీ..

### వైఎస్సార్ కుటుంబ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్న యువ నాయకుడు..


ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :




కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డికి కడప జిల్లా వైఎస్సార్ కాంగ్రె స్ పార్టీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి కల్లూరు రుద్రసేనారెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సా ర్ కుటుంబానికి నమ్మకమైన వారసుడిగా, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ్ముడిగా కడప ప్రజలతో విడదీయరాని అనుబంధాన్ని కొనసాగిస్తున్న అవినాష్‌రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.కడప పార్లమెంట్ నియోజకవర్గం నుంచి వరుస విజయాలు సాధించి హ్యాట్రిక్ ఎంపీగా తనదైన రాజకీయ ముద్రను వేసుకున్న అవినాష్‌రెడ్డి, ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలపై స్పందిస్తున్నారని రుద్రసేనారెడ్డి పేర్కొన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తూ, పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తున్న యువ నాయకుడిగా అవినాష్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు.వైఎస్సార్ కుటుంబంపై ప్రజల విశ్వాసానికి ప్రతీక,,కడప జిల్లాలో వైఎస్సార్ కుటుంబానికి ప్రజలతో ఎంతోకాలంగా ఉన్న అనుబంధం ప్రత్యేకమైనదని రుద్రసేనారెడ్డి అన్నారు. దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని, ఆయన ఆశయాలు, ప్రజా సంక్షేమ విధానాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు.అదే కుటుంబ వారసత్వాన్ని కొనసాగిస్తూ అవినాష్‌రెడ్డి కడప ప్రజలతో సన్నిహితంగా ఉంటున్నారని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకోవడం, కార్యకర్తలకు అందుబాటులో ఉండటం, అవసరమైన సందర్భాల్లో వారికి అండగా నిలవడం ద్వారా తనదైన శైలిలో రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు.వరుస విజయాలతో ప్రత్యేక గుర్తింపు,, కడప పార్లమెంట్ నియోజకవర్గం నుంచి వరుసగా విజయాలు సాధించడం అవినాష్‌రెడ్డి పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని రుద్రసేనారెడ్డి పేర్కొన్నారు. వరుస విజయాలతో హ్యాట్రిక్ ఎంపీగా నిలిచి రాజకీయంగా ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.యువ నాయకుడిగా ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ ముందుకు సాగుతున్న అవినాష్‌రెడ్డికి రానున్న రోజుల్లో మరిన్ని అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు.మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి,,అవినాష్‌రెడ్డి రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రుద్రసేనారెడ్డి ఆకాంక్షించారు.

# గాయం వారి వివాహానికి కేపీ కొండారెడ్డి..





ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :

మార్కాపురం జిల్లా,కొనకనమిట్ల మండలం, రేగుమానుపల్లి గ్రామంలో జరిగిన వివాహ వేడుకకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ మాజీ చైర్మన్, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, సీనియర్ రాజకీయ నాయకులు కేపీ కొండారెడ్డి హాజరయ్యారు. గ్రామానికి చెందిన దివంగత గాయం వెంకటరెడ్డి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కేపీ కొండారెడ్డి నూతన వధూవరులను ఆత్మీయంగా పలకరించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.నూతన జీవితంలో ఒకరినొకరు అర్థం చేసుకుంటూ, ప్రేమానురాగాలతో ముందుకు సాగాలని ఆశీర్వదించారు. వధూవరుల కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను పలకరించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.కేపీ కొండారెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు పెద్దలు, నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# బూచేపల్లి వెంకాయమ్మకు కేపీ నాగార్జునరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు..





ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :

ఒంగోలు పట్టణంలోని ఏ-1 కన్వెన్షన్ హాల్‌లో ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మను మార్కాపురం మాజీ శాసనసభ్యులు, గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేపీ నాగార్జునరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కేపీ నాగార్జునరెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి బూచేపల్లి వెంకాయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజా జీవితంలో మరింత ఉన్నతంగా రాణిస్తూ ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మతో కేపీ నాగార్జునరెడ్డి ఆత్మీయంగా మాట్లాడారు. కేపీ నాగార్జునరెడ్డి రాకతో కార్యక్రమంలో ఆత్మీయ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని బూచేపల్లి వెంకాయమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ప్రజా ప్రేరణ న్యూస్
RNI : APTEL/26/A3850
గురువారం 27- 08-26

# ముంపు గ్రామాల ఓటు ఎక్కడ..?..



11 గ్రామాల ఓటర్లకు స్పష్టత ఏదీ..?.. ♦ ఏ గ్రామం ఓటర్లు.. ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంటారో ప్రకటించాలి.. ♦పునరావాస కాలనీలకు తరలిన ప్రతి కుటుంబం ఓటు హక్కును కాపాడాలి..♦ ఓటరు జాబితా నుంచి ఒక్క పేరు కూడా తొలగిపోకుండా చూడాలి.. ♦ ముంపు ప్రాంతాల ఓటర్లకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలి.. ♦ గామాల వారీగా ఓటర్ల జాబితా పరిశీలన చేపట్టాలి.. ♦ పునరావాస కాలనీల్లో ప్రత్యేక ఓటరు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.. ♦ఓటు హక్కు భద్రతపై అధికారులు స్పష్టమైన ప్రకటన చేయాలి..♦ అఖిలపక్ష సమావేశంలో అధికారులను కోరిన పత్తి రవిచంద్ర..



**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం జిల్లా, వెలుగొండ ప్రాజెక్టు ముంపు ప్రాంతాలకు చెందిన 11 గ్రామాల ప్రజలు ప్రాజెక్టులో నీటి విడుదల నేపథ్యంలో పునరావాస కాలనీలు, ఇతర ప్రాంతాలకు తరలివెళుతున్న నేపథ్యంలో వారి ఓటు హక్కుపై స్పష్టత ఇవ్వాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పత్తి రవిచంద్ర కోరారు. ముంపు గ్రామాల ప్రజలు ఎక్కడికి తరలివెళ్లినా వారి ఓటు హక్కు మాత్రం కోల్పోకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ముంపు గ్రామాలు ఖాళీ అవుతున్న పరిస్థితుల్లో ఆయా గ్రామాలకు చెందిన ఓటర్లు ఇకపై ఏ గ్రామం, ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంటారనే విషయాన్ని అధికారులు స్పష్టంగా ప్రకటించాలని పత్తి రవిచంద్ర కోరారు. పునరావాస కాలనీలకు తరలివెళ్లిన కుటుంబాల వివరాలను గ్రామాల వారీగా సేకరించి, ప్రస్తుతం వారు నివసిస్తున్న ప్రాంతాల ఆధారంగా ఓటరు జాబితా వివరాలను పరిశీలించాలని అన్నారు.ప్రాజెక్టు కోసం గ్రామాలను, ఇళ్లను వదిలి వెళ్లాల్సి వస్తున్న నిర్వాసితులకు పునరావాసంతో పాటు వారి ప్రజాస్వామ్య హక్కులను కూడా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ముంపు గ్రామాలు ఖాళీ అయినా.. అక్కడి ప్రజల ఓటు హక్కు ఖాళీ కాకూడదని స్పష్టం చేశారు.ప్రతి కుటుంబానికి తమ ఓటరు సంఖ్య, ఓటరు జాబితాలో పేరు, పోలింగ్ కేంద్రం వివరాలు తెలియజేయాలని కోరారు. ఎక్కడైనా పేర్లు కనిపించకపోతే వెంటనే సంబంధిత ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పించాలని సూచించారు.పునరావాస కాలనీల్లో ప్రత్యేకంగా ఓటరు జాబితా పరిశీలన చేపట్టాలని పత్తి రవిచంద్ర కోరారు. 11 ముంపు గ్రామాలకు చెందిన ఓటర్ల వివరాలను గ్రామాల వారీగా విభజించి, ప్రస్తుతం వారు నివసిస్తున్న ప్రాంతాలతో అనుసంధానం చేయాలని అన్నారు.ఒకే కుటుంబానికి చెందిన సభ్యులు వేర్వేరు ప్రాంతాలకు తరలివెళ్లిన సందర్భాల్లో కూడా వారి ఓటు హక్కుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు ప్రత్యేకంగా పరిశీలించాలని కోరారు.మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జరిగిన అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశంలో ఈ అంశాన్ని పత్తి రవిచంద్ర అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై అధికారులు అఖిలపక్ష ప్రతినిధులతో చర్చించారు.సమావేశానికి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి, మార్కాపురం జిల్లాకు ఎన్నికల పరిశీలకుడు పత్తంశెట్టి రవి సుభాష్ హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డీఆర్వో, ఆర్డీవోలు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.ముంపు ప్రాంతాల ప్రజల్లో ప్రస్తుతం తమ ఓటు ఎక్కడ ఉంటుందనే సందేహం ఉందని, దీనిపై అధికారులు స్పష్టమైన సమాచారం అందించాలని పత్తి రవిచంద్ర కోరారు. ఏ గ్రామం ఓటర్లు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంటారు..?,,పునరావాస కాలనీలకు వెళ్లిన వారికి పోలింగ్ కేంద్రం ఎక్కడ ఉంటుంది..?,,పాత గ్రామాల ఓటరు జాబితాలో పేర్లు కొనసాగుతాయా..?,,చిరునామా మారిన వారు ఎలాంటి చర్యలు తీసుకోవాలి..?,,అనే అంశాలపై గ్రామాల వారీగా స్పష్టత ఇవ్వాలని కోరారు.ముంపు గ్రామాల ప్రజలు ఇప్పటికే ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఇప్పుడు ఓటు హక్కు విషయంలో కూడా అనిశ్చితి ఏర్పడకూడదన్నారు. ఒక్క ఓటరు పేరు కూడా అన్యాయంగా జాబితా నుంచి తొలగిపోకుండా, అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు భద్రంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పత్తి రవిచంద్ర విజ్ఞప్తి చేశారు.పునరావాస కాలనీల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రతి కుటుంబానికి వారి ఓటు వివరాలు, పోలింగ్ కేంద్రం వివరాలు తెలియజేయాలని కోరారు. అవసరమైన చోట ఓటరు జాబితా సవరణకు అవకాశం కల్పించాలని అన్నారు.వెలిగొండ ప్రాజెక్టు కోసం 11 గ్రామాల ప్రజలు తమ పుట్టిన ఊళ్లను, ఇళ్లను వదిలి వెళ్లాల్సి వస్తున్న నేపథ్యంలో, వారి ఓటు హక్కు కూడా దూరం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పత్తి రవిచంద్ర అన్నారు.పునరావాసం ఎక్కడ జరిగినా.. ప్రజల ఓటు హక్కు అక్కడే భద్రంగా ఉండాలి. ప్రతి ఓటరుకు తన పేరు, ఓటరు సంఖ్య, పోలింగ్ కేంద్రం వివరాలు తెలిసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ముంపు ప్రాంతాల ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి అని పత్తి రవిచంద్ర కోరారు.




# ముంపు గ్రామాల్లో అన్నా రాంబాబు పర్యటన..







## గొట్టిపడియ, అక్కచెరువు, తాండాలో ప్రజలతో మమేకం..

## నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్న అన్నా రాంబాబు..

## ప్రజలకు అండగా ఉంటామని భరోసా..

**ఏపీ స్టేట్ బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 26, (ప్రజా ప్రేరణ) :**

మార్కాపురం మండలంలోని వెలుగొండ ప్రాజెక్టు ముంపు ప్రాంతాలైన గొట్టిపడియ, అక్కచెరువు, తాండా గ్రామాల్లో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నా రాంబాబు బుధవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వెలుగొండ ప్రాజెక్టు నేపథ్యంలో ముంపు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పునరావాసం, పరిహారం, మౌలిక వసతులు తదితర అంశాలపై స్థానికులతో అన్నా రాంబాబు మాట్లాడారు. ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, వాటిని సానుకూలంగా విన్నారు. గొట్టిపడియ, అక్కచెరువు, తాండా గ్రామాల్లో పర్యటించిన అన్నా రాంబాబు, ప్రాజెక్టు కారణంగా ప్రజల జీవన పరిస్థితుల్లో వచ్చిన మార్పులను అడిగి తెలుసుకున్నారు.పునరావాసానికి సంబంధించిన సమస్యలు, ప్రభుత్వ పరంగా అందాల్సిన సౌకర్యాలు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులపై స్థానికులతో చర్చించారు.ముంపు ప్రాంతాల ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే వెలుగొండ నిర్వాసితులకు పునరావాసం, పరిహారం, ఇంటి పట్టాల అంశాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే.ప్రాజెక్టు కోసం పుట్టిన ఊళ్లను వదిలి వెళ్లాల్సి వస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా న్యాయం చేయాల్సిన అవసరం ఉందని అన్నా రాంబాబు పేర్కొన్నారు. నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం పూర్తిస్థాయిలో కల్పించడంతో పాటు, వారికి అందాల్సిన ప్రయోజనాలు, పరిహారం సక్రమంగా అందేలా చూడాలని కోరారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు.ముంపు గ్రామాల ప్రజలు పునరావాస ప్రాంతాలకు తరలివెళ్తున్న నేపథ్యంలో వారి ఓటు హక్కుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రతి కుటుంబానికి ఓటరు జాబితా వివరాలు, పోలింగ్ కేంద్రం వివరాలపై స్పష్టత కల్పించాలని కోరారు.గొట్టిపడియ, అక్కచెరువు వంటి ముంపు గ్రామాలకు సంబంధించిన నిర్వాసితుల జాబితాలను మార్కాపురం కలెక్టరేట్‌లో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచినట్లు ఇటీవల అధికారులు వెల్లడించారు.గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా ప్రజలతో నేరుగా మాట్లాడటం ద్వారా క్షేత్రస్థాయిలో వారి సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యంగా అన్నా రాంబాబు పర్యటన కొనసాగింది. ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను నమోదు చేసుకుని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అన్నా రాంబాబుతో కలిసి పర్యటించారు.







PRAJA PRERANA ,APTEL/26/A3850,Registration Number TELUGU DAILYKUNDURU SRINIVASA REDDY Publisher 9000449821 D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, PRAKASAM, ANDHRA Address PRADESH - 523316.D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, MARKAPUR,Place of Publication PRAKASAM, ANDHRA PRADESH - 523316.MADDINENI NAGESWARA RAOP rinter BUILD-ING NO. 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. Address : SUNDAY PRINTING PRESS Printing Press (Name & Address) DOOR NO 1-94, KONETI BAZAR, PRAKASAM, ANDHRA PRADESH - 523316. KUNDURU SRINIVASA REDDY Owner D NO 1-145-B, NOORANI MASEED, RTC BUS STATION BACK SIDE, PRAKASAM, ANDHRAPRDESH